మన రాజధాని
# రక్షణ
నిజం మా బలం
బాపట్ల | గుంటూరు | పల్నాడు
గురువారం 9 ఏప్రిల్ 2026 పేజీలు : 4

## సీఎం కాన్వాయ్ రూట్ పై ఎస్పీ సమగ్ర పరిశీలన

**కాన్వాయ్ ట్రయిల్ సమీక్ష**
**సూరేపల్లి లో కట్టుదిట్ట భద్రత చర్యలు**



**బాపట్ల జిల్లాలో సీఎం పర్యటనకు ముం దు ఎస్పీ కాన్వాయ్ ట్రయిల్ నిర్వహించి భద్రత ఏర్పాట్లు సమీ క్షించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.**


వేమూరు రక్షణ న్యూస్

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లి గ్రామానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృత భద్రత చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా

మిగతా 2 లో

## యువత పారిశ్రామికవేత్తలుగా
# ఎదగాలి

### ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు అవకాశాలు కల్పిస్తున్నాం




వివరాలు 2లో..

**మంగళగిరి సమీపంలోని నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన అవగాహన సదస్సులో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి . సవిత పాల్గొని యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు.**

మంగళగిరి/అమరావతి: రక్షణ న్యూస్

యువత పారిశ్రామిక రంగంలో ముందుకు వచ్చి మరింత మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత పిలుపునిచ్చారు. నాగార్జున యూనివర్సిటీలోని డాక్టర్ హెచ్.హెచ్.డైక్మన్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు అవకాశాలపై ఒకరోజు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు.సదస్సును మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు కల్పించడం ద్వారా అగ్ర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన ఈడబ్ల్యూఎస్ వర్గాలకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని అన్నారు.దేశ

## వంతెన పనులు పరిశీలన.

- 14 కోట్లతో నాగరాజు కాలువపై నూతన వంతెన
- పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నరేంద్ర ఆదేశం



వి వ రా లు 2లో..

బాపట్ల మండలం నాగరాజు కాలువపై నిర్మాణంలో ఉన్న ముత్తాయపాలెం--కప్పలవారిపాలెం నూతన వంతెన పనులను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు. రూ.14 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ వంతెన పూర్తయితే రెండు గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

బాపట్ల రక్షణ న్యూస్

## ప్రభుత్వ విద్యార్థులకు ప్రత్యేక కిట్




వివరాలు 2లో..

## సూరేపల్లిలో పాసుపుస్తకాల పంపిణీ

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక...రైతులు భారీగా హాజరుకావాలని పిలుపు**



వివరాలు 2లో..

బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. కార్యక్రమ ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.

వేమూరు రక్షణ న్యూస్

## పిడుగురాళ్ల వైద్య కళాశాల పనులు వేగవంతం

- త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశం
- ఓపీ సేవలు ప్రారంభానికి చర్యలు



వి వ రా లు 2లో..

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల మరియు అనుబంధ బోధనా సుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ రోగులకు వైద్య సేవలను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలి పారు. నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

నర్సరావుపేట రక్షణ న్యూస్

# వంతెన పనులు పరిశీలన.

మొదటి పేజీ తరువాయి

**బాపట్ల రక్షణ న్యూస్**

బాపట్ల నియోజకవర్గ పరిధిలోని బాపట్ల మండలం నాగరాజు కాలువపై అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన వంతెన నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం పరిశీలించారు. రూ.14 కోట్ల అంచనా వ్యయంతో ముత్తాయపాలెం నుండి కప్పలవారిపాలెం గ్రామాలను కలుపుతూ ఈ వంతెన నిర్మాణం కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించి, పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని అన్నారు.ముత్తాయపాలెం మరియు కప్పలవారిపాలెం గ్రామాల మధ్య ప్రయాణ దూరం తగ్గడంతో పాటు ప్రజలకు సులభ రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీంతో పాటు ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల వైద్య కళాశాల పనులు వేగవంతం

మొదటి పేజీ తరువాయి

**నర్సరావుపేట రక్షణ న్యూస్**

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల మరియు అనుబంధ బోధనాసుపత్రి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. బుధవారం కళాశాల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని పరిశీలించి, మిగిలిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టర్లు సివిల్ పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.వైద్య కళాశాల మూడు విభాగాలుగా లేబొరేటరీ, పరిపాలన భవనం, ఉపన్యాస గ్యాలరీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగాలు, డయాగ్నస్టిక్ కేంద్రం, అత్యవసర విభాగం నిర్మాణ పనులు త్వరలో పూర్తికానున్నాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ రోగులకు వైద్య సేవలు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్, డీసీహెచ్ ప్రసూన, పిడుగురాళ్ల బోధనాసుపత్రి ప్రిన్సిపాల్ సునీత, ఆసుపత్రి సూపరింటెండెంట్ జి. గౌరీ, ఏపీఎంఐడీసీ అధికారులు, మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మొదటి పేజీ తరువాయి

పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని మంత్రి సవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల్లోనే రాష్ట్రానికి రూ.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కు లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ పార్కుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసే పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఈడబ్ల్యుఎస్ వర్గాలకు చెందిన యువత డీపీఆర్‌లతో ముందుకొస్తే చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు సబ్సిడీ రుణాలు, శిక్షణ, ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. పారిశ్రామిక రంగంలో మహిళలు ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.ప్రతి ఇంటి నుంచి కనీసం ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత చెప్పారు. యువతే దేశ భవిష్యత్తు అని, ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలో రాణించాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యుఎస్ శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి కె.సునీత, ఎంఎస్ఎంఈ సీఈవో ఎం.విశ్వ, వీసీ గంగాధర్ రావు, కార్పొరేషన్ చైర్మన్లు బుచ్చి రాంప్రసాద్, బ్రహ్మం చౌదరి తదితరులు పాల్గొన్నారు. వివిధ సంస్థలకు చెందిన తొమ్మిది స్టాళ్లను మంత్రి పరిశీలించి పరిశ్రమల ఏర్పాటుకు వారు అందిస్తున్న సహకారంపై వివరాలు తెలుసుకున్నారు.

# సూరేపల్లిలో పాసుపుస్తకాల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

**వేమూరు రక్షణ న్యూస్**

బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రజా వేదిక ద్వారా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు ప్రజా సమస్యలపై స్పందించనున్నారని వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు తెలిపారు. సభ అనంతరం సమీప ప్రాంగణంలో పార్టీ క్యాడర్ సమావేశం కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు.వేమూరు నియోజకవర్గం వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో రైతులు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి ముఖ్యమంత్రిని ఘనంగా స్వాగతించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నియోజకవర్గానికి సంబంధించిన అన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరుతామని, ఆయన సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అధ్వాన స్థితిలో ఉన్న కొల్లూరు లాక్ సెంటర్ వంతెన, పెదపులివర్రు, చుండూరు మరియు తుంగభద్ర డ్రైన్స్ పై వంతెనలకు అత్యవసర మరమ్మతులు లేదా పునర్నిర్మాణం అవసరమని తెలిపారు. రహదారుల నిర్మాణం కొంతవరకు జరిగిన ప్పటికీ ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని, కాల్వల అభివృద్ధి కూడా అత్యవసరమని చెప్పారు.అదేవిధంగా, గతంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీకి చెందిన సుమారు 75 ఎకరాల భూమిని ఎంఎస్ఎంఈ పార్క్‌గా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు వెల్లడించారు.ఈ సభను విజయవంతం చేయడానికి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు కోరారు.

# సీఎం కాన్వాయ్ రూట్ పై ఎస్పీ సమగ్ర పరిశీలన

మొదటి పేజీ తరువాయి

ఎస్పీ బి. ఉమామహేశ్వర్ బుధవారం సాయంత్రం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి భద్రత ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సూరేపల్లి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద నుండి కాన్వాయ్ ట్రయల్ ప్రారంభమై వేమవరం మార్గం మీదుగా ప్రజా వేదిక ప్రాంగణం వరకు చేరుకుంది. అనంతరం అక్కడి నుండి రైతులు పొలాల వద్ద, పార్టీ క్యాడర్ సమావేశ ప్రాంగణం, తిరిగి హెలిప్యాడ్ వరకు మార్గాన్ని సమగ్రంగా పరిశీలించారు.కాన్వాయ్ మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్త్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, ఎక్కడా లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకల సమయంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి పోలీసు అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.ప్రజా వేదిక, హెలిప్యాడ్, సమావేశ ప్రాంగణం వంటి ముఖ్య ప్రదేశాల్లో విధులు నిర్వహించే సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ట్రాఫిక్ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రాకపోకలను సాఫీగా నిర్వహించాలని తెలిపారు.ప్రారంభం నుండి ముఖ్యమంత్రి పర్యటన ముగిసేంత వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు పర్యట నను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ విద్యార్థులకు ప్రత్యేక కిట్

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు రక్షణ న్యూస్**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక కిట్ అందించేందుకు నిర్ణయం తీసుకుంది. రాబోయే 2026--27 విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు 21 రకాల వస్తువులతో కూడిన “సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర” కిట్‌ను పంపిణీ చేయనున్నారు.

ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.830.04 కోట్ల నిధులను మంజూరు చేసింది. గతంలో అందించే విద్యా సామాగ్రికి అదనంగా విద్యార్థులకు అవసరమైన మరిన్ని వస్తువులను ఈ కిట్‌లో చేర్చనున్నారు. ఇందులో మూడు జతల యూనిఫాం క్లాత్, బెల్ట్, షూస్, రెండు జతల సాక్సులు, టై వంటి వస్తువులతో పాటు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, పిక్టోరియల్ డిక్షనరీ ఇవ్వనున్నారు.

అదనంగా నాణ్యమైన స్కూల్ బ్యాగ్, జామెట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు మరియు ఇతర విద్యా సామాగ్రి కూడా ఈ కిట్‌లో భాగంగా అందించనున్నారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే జూన్ 12 నాటికే విద్యార్థులందరికీ ఈ కిట్లు అందేలా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు.

# రోడ్డుపై మురికి నీరు... గ్రామస్తుల ఆవేదన

**బల్లికురవ రక్షణ న్యూస్**

ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా పరిధిలోని అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ప్రధాన రహదారిపై మురికి నీరు పారుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామంలోని వలపర్ల వెళ్లే రహదారి మార్గంలో సరైన సైడ్ కాలువలు లేకపోవడంతో గత ఏడు సంవత్సరాలుగా మురికి నీరు రోడ్డుపైకి చేరుతోందని గ్రామస్తులు తెలిపారు. ఈ రహదారిపై దాదాపు 500 మంది నివాసం ఉంటున్నారు. గ్రామానికి ఇది ప్రధాన మార్గం కావడంతో రోజూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వలపర్ల, కోణంకి, అద్దంకి, మార్టూరు వంటి గ్రామాలు మరియు పట్టణాలకు వెళ్లే ముఖ్య రహదారి అయినప్పటికీ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. మురికి నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపిస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. చిన్న పిల్లలు, వృద్ధులు ఈ మార్గంలో నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ అధికారులకు, గ్రామ నాయకులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు, ఓట్లు అడిగే సమయంలో మాత్రమే నాయకులు వస్తారని, ప్రజల సమస్యలపై మాత్రం స్పందించరని వారు ఆరోపిం చారు.



ఇప్పటికైనా మండల మరియు జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రహదారి పక్కన సరైన కాలువ నిర్మించి మురికి నీరు పారకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరగా పరిష్కారం చూపాలని కొమ్మినేనివారిపాలెం గ్రామస్తులు కోరుతున్నారు.

# నేతన్నల గౌరవ జీవనమే లక్ష్యం

**తాడేపల్లి/అమరావతి: రక్షణ న్యూస్**

చేనేత కార్మికులకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆమెను ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 26న నిర్వహించే పద్మశాలీ మహాసభకు హాజరుకావాలని వారు మంత్రి సవితను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వంతోనే మేలు జరుగుతోందన్నారు. నేతన్నల కోసం ఈ నెల ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రతి సంవత్సరం రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. చేనేత కార్మికులకు నూలుపై 15 శాతం సబ్సిడీ అందిస్తున్నామని, రాష్ట్రంలో కొత్త టెక్స్టైల్ విధానాన్ని తీసుకొచ్చి మెగా క్లస్టర్లు, మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. చేనేత ఉత్పత్తుల విక్రయాలను పెంచేందుకు ఆప్కో ద్వారా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముద్ర పథకం కింద 2,640 మంది చేనేత కార్మికులకు రూ.24.43 కోట్ల రుణ సహాయం అందించామని చెప్పారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేందుకు




రాష్ట్రవ్యాప్తంగా చేనేత ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత చెప్పారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా చేనేత కార్మికుల ఆరోగ్య భద్రతకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు, మునగపాటి వెంకటేశ్వరరావు, అంజిబాబు, విజయనాగేంద్ర, బండారు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**భట్టిప్రోలు రక్షణ న్యూస్**

బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లను పరిశీలించింది. రీ సర్వే జరిగిన పొలంలో రైతులతో సీఎం ఇంటరాక్ట్ కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ పాల్గొని సభా వేదిక, భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలపై



అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## చీరాలలో తెదేపా విస్తృత సమావేశం



**చీరాల, రక్షణ న్యూస్**

చీరాల నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి తెన్నేటి కృష్ణ ప్రసాద్ పరిచయ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. సమావేశంలో పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ ఎం.ఎం. కొండయ్య, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీ నాతాని ఉమామహేశ్వరరావు, శ్రీ గౌరీ అమర్నాథ్, షేక్ యాసిన్, గంగవల్లి శ్రీను, పురుషోత్తమ్, పార్థసారధి, రత్నబాబు తదితరులు హాజరయ్యారు. అలాగే భారతీయ జనతా పార్టీ మరియు జన సేన పార్టీ నాయకులు కూడా సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఆంధ్రజ్యోతి కార్యాలయం ముందు నిరసన




**బాపట్ల రక్షణ న్యూస్**

బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద ఉన్న ఆంధ్ర జ్యోతి కార్యాలయం ఎదుట వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏబీఎన్ ఛానల్‌లో ప్రసారమైన కార్యక్రమంలో పార్టీ అధినేత . జగన్ మోహన్ రెడ్డి పై మరియు పార్టీ నాయకులపై అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఈ నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు నాగార్జున ఆధ్వర్యం వహించారు. కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ నాయకులపై మరియు వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## పేరాలిలో చర్చి ప్రతిష్ట కార్యక్రమం

బాపట్ల రక్షణ న్యూస్



బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పేరాలి గ్రామంలో చర్చి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబును పాస్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గొర్రెముచ్చు మీరయ్య మాజీ సర్పంచ్, దాసరి రత్నరాజు (పేరాలి హై స్కూల్ చైర్మన్), ఏపూరి జకరయ్య, కాగిత ఏసుబాబు, గొర్రెముచ్చు బాలకృష్ణ, గేరా చిన్న, కాగిత సుందర్ దాస్, జోగి సురేష్, ఐనంపూడి షాలెం రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మిర్చి యార్డు తనిఖీ చేసిన డీఎఫ్ఓ



గుంటూరు,రక్షణ న్యూస్

గుంటూరులోని మిర్చి యార్డును జిల్లా విపత్తుల నిర్వహణ అగ్నిమాపక శాఖ అధికారి ఎం. శ్రీనివాసరెడ్డి బుధవారం సందర్శించారు. యార్డులో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాల పనితీరును పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై సిబ్బందితో చర్చించారు. మిర్చి నిల్వలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అగ్నిమాపక యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశంపై తనిఖీలు నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

## లారీ ఢీకొని కానిస్టేబుల్ మృతి

దాచేపల్లి రక్షణ న్యూస్



పల్నాడు జిల్లా దాచేపల్లి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పోలీస్ కానిస్టేబుల్ వెంకట్ నాయక్ దుర్మరణం చెందారు. నరసరావుపేట నుంచి దాచేపల్లి వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో, అకస్మాత్తుగా యూటర్న్ తీసుకుంటున్న లారీని ఆయన బైక్ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు పొందిన వెంకట్ నాయక్ ఘటన స్థలంలోనే కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను దాచేపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి అత్యంత విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం పిడుగురాళ్లలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో ఉండగా, మార్గమధ్యలోనే ఆయన మృతి చెందారు. మృతుడు వెంకట్ నాయక్ ప్రస్తుతం వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది.

# ట్రాఫిక్ మళ్లింపు

భట్టిప్రోలు రక్షణ న్యూస్



భట్టిప్రోలు, వేమవరం, సూరేపల్లి, కోనేటిపురం, పల్లెకోన, రేపల్లె మరియు పరిసర గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూరేపల్లి గ్రామ పర్యటన సందర్భంగా 09-04-2026 తేదీన ఉదయం 6 గంటల నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. భట్టిప్రోలు గ్రామ శివారులోని చీం-216గా వేమవరం జంక్షన్ నుండి రేపల్లె వైపు వెళ్లే వాహనాలను హైవే మార్గంలో మళ్లించగా, రేపల్లె వైపు నుండి పల్లెకోన మీదుగా కోనేటిపురం వైపు వచ్చే వాహనాలను పడమటిపాలెం జంక్షన్ వద్ద డైవర్షన్ చేసి జిల్లేపల్లి, పెద్దవరం మీదుగా కనగాల వద్ద చీం-216గా లోకి మళ్లించబడినట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని పోలీసు అధికారులు కోరారు.

# రహదారి అభివృద్ధి పనుల పరిశీలన

బాపట్ల రక్షణ న్యూస్



బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ జాతీయ రహదారి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్‌మాల పరియోజనలో భాగంగా కనమరప్పాడు నుండి ముప్పవరం వరకు నిర్మిస్తున్న ఆరు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుండ్లకమ్మ నదిపై నిర్మిస్తున్న వంతెన పనులను ప్రత్యక్షంగా సందర్శించిన ఎంపీ, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మ్యాపుల ద్వారా, ప్రాంగణ పరిశీలన ద్వారా పనుల స్థితిగతులను సమీక్షించి పెండింగ్ సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రహదారి పూర్తయితే విజయవాడ--బెంగళూరు ప్రయాణ సమయం తగ్గి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. నిర్ణీత గడువులో, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి సంస్థ అధికారులు, ఇంజనీర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి



గుంటూరు రక్షణ న్యూస్

నగర పాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ నగరంలో త్రాగునీటి కాలుష్యాన్ని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రైన్లను దాటి వెళ్లే ఇంటి కుళాయిలకు నోటీసులు జారీ చేసి నిర్దేశిత గడువులోపు మార్చాలని, లేనిపక్షంలో నీటి సరఫరా నిలిపివేయాలని స్పష్టం చేశారు. బుధవారం జరిగిన సమీక్ష సమా వేశంలో త్రాగునీటి సరఫరా, నాణ్యత నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అధికారులతో చర్చించారు. నీటి నమూనాల పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా అమోనియా నైట్రేట్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. డిఈఈలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. నగరంలో డయేరియా కేసుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కలుషిత నీటి సరఫరా ఎక్కడైనా గుర్తిస్తే తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు పూర్తైన వెంటనే బిల్లులను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. స్మశానవాటికలు, పార్కుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు, వర్షాకాలానికి ముందస్తు పనులను వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.